


# పరపతి




– మల్లాది కామేశ్వర రావు

'గాంధీ గారెవరో గాదు... మా తాతగారితోబాటు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. నెహ్రూగారూ మా నాన్న గారూ క్లాసుమేట్లు! మన ప్రధాన మంత్రి పి.వి.గారూ, మా బాబాయీ వంగరలో కల్సి ఆడుకునేవారు కూడా! పార్టీలో మనకు భలే ఇదిలే...' వినిపించేస్తున్నాడు వరహాల రావు.

'అద్సరేలే... అసలు మన దేశానికి హిందూదేశం అనే పేరెందుకు వచ్చిందనుకున్నావ్...? మా పార్టీ వల్లే కదా...! అసలు అద్వానీ అంటే ఎవరో తెల్సా...? అపర రామావతారం... అటువంటి అద్వానీగారూ, మా చిన పెదనాన్న బావమరిదీ మహా దోస్తుల్లే... అందువల్లే మనకు పార్టీలో...' మధ్యలో అందుకున్నాడు రామ్మూర్తి.

'హిందూదేశం... హిందూ దేశం... అంటూ ఊరికే మహా ఇదైపోతున్నావు. అసలు దేశం కోసమే అన్న పుట్టాడు. అన్న కోసమే దేశం పుట్టింది. అదే తెలుగుదేశమై పోయింది. మా అన్న గతంలో సినిమాల్లో నటించినా, సినిమాలు వదిలేసి రాజకీయాల్లోకి వచ్చినా... అన్నీ.... అన్నీ... ప్రజల కోసమే తెల్సా...! గుడివాడలో మా నాన్నా, అన్నా కర్రాబిళ్ళా ఫ్రెండ్సులే... అందువల్ల మనమంతా...' అన్నగారి వీరాభిమాని హనుమంత్రావు జస్ట్ గయ్యిమంటూ అరిచాడు.

'దున్నేవాడిదే భూమి! అందరికీ సమాన హక్కు ఉండాల్సిందే! ఒకరు ఆస్తులు కలిగివుండడం, మరొకరు వస్తులతో మగ్గిపోవడం ఇంకానా... ఇకపై చెల్లదు...! అధికారం ఒక్కరికే సొంతం కారాదు. కాబట్టి దాన్ని మనమందరం పంచుకుందాం... ఏమంటారు కామ్రేడ్స్...' అంటూ భాస్కర్ ఆవేశంగా బయటపెట్టాడు తన కదుపులోని అసలు బాధని!

***

ఆ ఊరి రచ్చబండ చుట్టూ జనం తొక్కిసలాడుకునేంతగా కాకపోయినా... ఫర్లేదు... కాస్త భారీ సంఖ్యలోనే గుమిగూడి

## ఔట్లు

దేవుడికి దండం పెట్టుకుంటూ అన్నాడు రాజు

"భగవంతుడా! ఒక్క పేపరు అవుటయ్యేలా చూడు స్వామి"

"అదేమిట్రా అలా కోరుకుంటున్నావ్. అన్ని పేపర్లు అవుటయితే బావుంటుంది కదా!"

"ఏడిసావులే. అన్నీ ఒకేసారి అవుటయితే రాయడం కష్టం. సంవత్సరానికొకటి అవుటయితే నాలుగైదు ఏళ్ళలో పూర్తిచేసుకోవచ్చు"





## సర్దుబాటు

రమణితో అన్నాడు గోవిందు –

"నేను కోపంలో వున్నవుడు ఏవేవో అనేస్తుంటాను. నువ్వేమీ పట్టించుకోకు"

"దాన్దేముంది. ఆ రోజు వంట చేయకుండా ఉండడం నాకు అలవాటే. నన్ను కూడా అపార్థం చేసుకోకండి"




– కె.వి. మధుసూదనరావు

# సమీక్షణం

## కలం సాక్షిగా

రచన: డా.సి.నారాయణరెడ్డి, వెల: రూ. 30, ప్రతులకు: విశాలాంధ్రా పబ్లిషింగ్ హౌస్, 4-1-435, బేంక్ స్ట్రీట్, విజ్ఞానభవన్, హైదరాబాద్-500 001. అన్వేషి ప్రచురణలు, ప్లాట్‌నెం.48, ఫిలిమ్‌నగర్‌కాలనీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్-34

వచన కవిత రచించినా, గేయం లిఖించినా, గజల్‌ను పలికించినా, ప్రపంచ పదులను సృష్టించినా నారాయణరెడ్డి గారి ప్రతిభ అనన్యసామాన్యం.

వయస్సు అరవై పదులు దాటినా రెడ్డిగారి కలానికి పదును తగ్గలేదు. ఈనాటికీ యువ కవులతో పోటీపడుతూ తరుచుగా కవితలు రాస్తూనే వుంటారు.

కలం సాక్షిగా అనే నారాయణరెడ్డిగారి కావ్యం ద్విపదుల సమాహారం. ద్విపద అంటే రెండు పాదాలు కలది. రంగనాథరామాయణం, బసవపురాణం ద్విపద కావ్యాలే. ద్విపది అన్నా రెండు పాదాలతో కూడినదే. మాత్రాఛందస్సులో నడిచే ప్రక్రియ ఇది.

ఈ ద్విపదులు ప్రస్తుత ప్రపంచానికి దర్పణాలు. కేవలం రెండు పాదాల్లో ప్రస్తుత సామాజిక పరిస్థితుల్ని కళ్ళకు కట్టినట్టుగా వర్ణించారు. ఈ ప్రపంచంలో స్వార్థపరుడైన మనిషిని గురించి

'స్వార్థంతో తలకెక్కిన లోకంలో శాంతంగా వుండెవరు కుక్కకు కూడా భయం మనిషి తన ముక్కును లాక్కుంటాడని' వర్ణిస్తారు.

ఈనాటి రాజకీయ నాయకుల పదవీ వ్యామోహాన్ని గురించి

'కుక్కలు మాంసంముక్కలకోసం కొట్లాడితే ఛీ అంటాము. పదవుల కోసం మనుషులు కుస్తీ పడుతుంటే ఏమంటాము' అని పదవులకోసం నీచాతినీచంగా ప్రవర్తించే నాయకుల గురించి సునిశితంగా విమర్శిస్తారు.

సరళమైన మాటలతో గొప్ప కవిత్వాన్ని చెప్పే నేర్పు నారాయణరెడ్డిగార్కే సొంతం. అది ఎవరికివారే చదివి తెలుసుకోవలసిన అనుభవైకవేద్యం.

## మరో దశ

(కవితా సంపుటి)

రచన: వసీరా, పుటలు: 97, వెల: రూ. 20, ప్రతులకు: విశాలాంధ్రా బుక్‌హౌస్‌వారి అన్ని బ్రాంచీలు, బేంక్ స్ట్రీట్, హైదరాబాద్-1.
ప్రచురణ: ఝరీ పొయిట్రీ సర్కిల్, 6-1-711, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004

ఎనభైయవ దశకం తర్వాత సాహిత్యంలో స్త్రీవాద రాజకీయాలు, దళితవాద రాజకీయాలు, విప్లవ రాజకీయాలు ప్రముఖ వస్తువులైనాయి.

మరో దశ అంతా మూడో ప్రపంచ దేశాల మీద జరుగుతున్న సాంస్కృతిక ఆర్థిక దాడిని ప్రతిఘటించే ప్రయత్నమే పేదదేశాలకు సహాయం పేరుతో ప్రపంచ దేశాల మార్కెట్లను వనరుల్ని కొల్లగొడుతున్నాయి.

"మన పేగులు చీల్చేస్తూ కూడా
వాడు ఫిడేలు రాగాలు పలికించడంలో
ప్రపంచం ఎలక్ట్రానిక్ కవికట్టు బద్దైపోతుంది"

సాంస్కృతికంగానే కాకుండా సంగీతపరంగా కూడా ఈనాడు సామ్రాజ్యవాద ప్రభావం విపరీతంగా కనిపిస్తుంది. ఈ సంస్కృతిపై తీవ్రమైన కసితో కవి వింతరుతువు అనే కవితలో

తెల్లని పారదర్శకపు స్టీలు గోపీలోంచి
నక్షత్రాలు పొదిగిన జననాంగాన్ని
మొహంమీద ఆడిస్తూ
మైకేల్ జాక్సన్ పాడే పాట మాత్రమే
ఈ రుతువులో విరగకాసే వింత పంట

అంటాడు.

అంతర్జాతీయ పరిణామాల గురించే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో మారుతున్న రాజకీయాల గురించీ వ్యాఖ్యానిస్తూ ఉక్కు రుతువు కవాతు చేయడం, ధ్వంసమైపోతున్న తిండిగింజలు, ఖాళీ అయిపోతున్న ఊళ్ళు, తగలబడిపోతున్న గుడిసెల్ని గురించి స్పందిస్తాడు ఈ కవి.

సమకాలీన స్వార్థ రాజకీయాల మీద, కుటిల సామ్రాజ్యవాదం మీద ధ్వజమెత్తిన కవితే మరో దశ.

— హైమవతి

---

వున్నారు. ఆ ఊరిలో కాస్త పేరుందని ఎవరికి వారే అనుకుంటున్న కాగోరే నేతలు జనానికి తను 'పరపతి' వినిపిస్తున్నారు.

వారు చెప్పేదంతా ఆమూలాగ్రం ఆలకిస్తూ, తమ ఊరివారి 'చరిత్ర' తెలుసుకుని పొంగిపోతున్నారా జనమంతా.

***


కాబట్టి ఇందుమూలంగా మీకు నే చెప్పేదేంటంటే వచ్చే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్టు నాకే వస్తుంది. మీరు నాకు ఓటేస్తే పి.వి.గారితో చెప్పి మన ఊరు బాగుచేయించేస్తా...' వరహాలరావు ఉవాచ.

'మా పార్టీ టిక్కెట్టు నాకే వచ్చేస్తోంది. నన్ను మీరు నెగ్గిస్తే ఊరినిండా రామాలయాలు కట్టించేస్తా. ప్రతి ఒక్కరికీ నామాలు పెట్టేస్తా...' అన్నాడు రామ్మూర్తి తన నైజం బయటపెడుతూ.

'నన్నే పోటీ చెయ్యమని అన్న ఆదేశం'. ఆ అన్నకు తమ్ముడిగా మీ కోసం పోటీ చేస్తా . అన్నలాగే నేనూ పెళ్ళి చేసుకుంటా. అన్న ఏం చెబితే అదే చేస్తా. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే – నాక్కు కూతుళ్ళు లేరు. అది కూడా మీరు తెల్సుకోవాలి మరి!' హన్మంతరావు రిక్వెస్ట్ చేశాడు.

'మావాళ్ళు నన్నే నిలబడమన్నారు. నేను నిలబడుతున్నాం. మీరు కూడా నన్నే నిలబెట్టండి. మిమ్మల్నీ మన ఊరినీ నేను కూడా నిలబెడతాను. మనమంతా కల్సి ముంచుందాం. పరేనా కామ్రేడ్స్...' భాస్కర్ భరోసాగా చెప్పేస్తున్నాడు.

***




'అమ్మయ్యో... మనూరోళ్ళకి మా దొడ్డ పెద్దోళ్ళతో మా చెడ్డ పరిచయాలున్నై అన్నమాట...! ఎంత గొప్ప... ఎంత గొప్ప...!' గోపయ్య బోల్డెంత ఆశ్చర్యపోతున్నాడు.

'వచ్చే ఎన్నికల్లో పోటీచేదామని ఈళ్ళంతా తెగ ఇదైపోతున్నార్లే...! అందుకే ఆ పెద్దోళ్లెవరూ తెలీకపోయినా... ఓ నాలుగు పేర్లు బట్టీ పట్టేసి, మనకు ఇనిపించేత్తన్నారు' శేషయ్య గాలి తీసేశాడు.

'అయితే – ఈళ్ళకెవరూ తెలీదంటావా...?' గోపయ్య గొంతులో ఈసారి కొద్దిగా అనుమానం...

'అసలీళ్ళకి టిక్కెట్టు కూడా రాటం లేదంటలే. ఢిల్లీ బాబులెవరో ఇక్కడ్నుంచి పోటీ చేత్తారంట మరి!...'

గోపయ్య గొంతుక్కిక ఉలుకూ పలుకూ వుంటే ఒ ట్టు!! ●